మారో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

టీడీపీ నుంచి వైయస్ఆర్‌సీపీలోకి భారీగా చేరికలు

బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో మొగిలిచర్లకు చెందిన పలు కుటుంబాలు పార్టీలో చేరిక



కందుకూరు: వైయస్ఆర్‌సీపీ ఆశయాలు, సిద్ధాంతాలు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి చెందిన పలు కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో సొసైటీ సభ్యుడు బండి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం, ప్రజా సేవ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ వైయస్ఆర్‌సీపీలో ఎప్పుడూ స్వాగతం ఉంటుందని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.

Main Edition
19 Oct 2026 Page No. 8